సమాజానికి జవాబుదారీ మీడియా

రెవెన్యూ మంత్రి ధర్మాన

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వాస్తవాలను మీడియా చెప్పకపోతే, అది అంతిమంగా సమాజానికి హాని తప్ప ఏ ప్రభుత్వానికో, ఏ పార్టీకో కాదని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు చెప్పారు. మిగిలిన వ్యవస్థల మాదిరిగానే మీడియా కూడా సమాజానికి జవాబుదారీ అని ఆయన అన్నారు. సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో ఏపీయుడబ్ల్యూజే డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు నల్లి ధర్మారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.ఈశ్వరరావు, కూన పాపారావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు ఎస్వీ సత్యప్రసాద్,సీనియర్ జర్నలిస్టులు సనపల నర్సింహులు, చింతాడ కృష్ణారావు, చిన్న పత్రికల సంఘ నాయకులు సిరిగిరి నవ చైతన్య, చౌదరి సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ప్రతినిధి కనకల రామారావు తదితరులు పాల్గొన్నారు.

చక్రతీర్థ స్నానాల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర - పాతపట్నం : పరమ పవిత్రమైన మహా శివరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఎల్.ఎన్.పేట మండలం దబ్బపాడు గ్రామం ఆవరణలో నిర్వహిస్తున్న శ్రీ ముఖలింగేశ్వర మహా చక్ర తీర్థస్నానాల మహోన్నత ఘట్టంలో పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని వంశధార నదిలో చక్రతీర్థస్నానం మాచరించారు. ఈ పవిత్రమైన చక్రిత స్నానాల్లో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాక పక్కనే ఉన్న ఒరిస్సా రాష్ట్రం ప్రజలు కూడా విశేషంగా పవిత్ర చక్రతీర్థ స్నానాల్లో పాల్గొన్నారు.

నేడు రామకృష్ణ పరమహంస జయంతి

విశాలాంధ్ర - సోంపేట : భగవాన్ శ్రీరామకృష్ణ పరమహంస 188వ జయంతి కార్యక్రమాన్ని సోంపేట శ్రీశయనవీధిలో గల శ్రీరామకృష్ణ ప్రార్థనమందిరంలో ఘనంగా నిర్వ హించేందుకు ఏర్పాట్లు చేసినట్లు రామకృష్ణ సేవాసమితి బాధ్యులు గరుడాచలం శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు, భగవద్గీత పారాయణం, భక్తిగీతాల ఆలాపన, త్రిమూర్తుల చిత్రపటాలతో ఊరేగింపు, విద్యార్థులకు బహుమతులు ప్రధానం, ప్రసాద వితరణ, భజన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

సచివాలయ తనిఖీ

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : ఎం.పి.డి.ఓ మురళీ మోహన్ సింధువాడ, పెద్ద సవలాపురం, సచివాలయాలు తనిఖీ చేసారు. చెత్త నుండి సంపద తీసే విధానాన్ని పరిశీలించారు. సచివాలయాల పరిధిలో గల ఎస్.డబ్లు.పి.సి షెడ్‌లను తనిఖీ చేసారు అలాగే హౌస్ హెల్డ్ స్ప్లిట్టింగ్, ఎస్.డి.జి సర్వే సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలోని రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని, పథకాలకు సంబందించిన విషయాలు పై ప్రజలలో అవగాహనా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు ఆఫ్ షోర్, వంశధారలకు సీపీఐ రాష్ట్ర బృందం

సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర - శ్రీకాకుళం : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటి ప్రాజెక్ట్ ల సందర్శనలలో భాగంగా మంగళవారం జిల్లా లోని ఆఫ్ షోర్, వంశధార ప్రాజెక్టలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ నాయకత్వంలోని బృందం సందర్శిస్తారని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాలకులు సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణంలో అలసత్వం చూపు తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులు సందర్శించి విజయవాడ లో ఇరిగేషన్ అధికారులు, రాజకీయ, వామపక్ష, ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రణాళికను రూపొందించి కేంద్ర మంత్రి షేకావత్ కు నివేదికను అందిస్తారన్నారు. 2005 లో ప్రారంభించి న వంశధార ప్రాజెక్ట్ పనులు నత్తడకనన జరుగుతున్నాయని, నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నాయ్యం జరగలేదు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటన లో 2022 డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చేసిన ప్రకటన ఎమైందని ప్రశ్నించారు. పలాస మండలం రెగులపాడు వద్ద మహేంద్ర తనయ మీద నిర్మిస్తున్న ఆఫ్ షోర్ ప్రాజెక్ట్ పనులు కూడా నత్త నడకన సాగుతున్నాయని, అక్కడ నిర్వాసిత కుటుంబాలకు న్యాయం జరగలేదని, నిర్వాసిత కాలనీల్లో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించ లేదన్నారు. సీపీఐ రాష్ట్ర బృందం ఉదయం 10 గంటలకు ఆఫ్ షోర్ ప్రాజెక్ట్ ను సందర్శించి అనంతరం హిరమండలం లోని వంశధార ప్రాజెక్ట్ ను సందర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతులు, నిర్వాసితులు, సీపీఐ శ్రేణులు, ప్రజా సంఘాల, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ప్రకటనలో కోరారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

మండల సర్వ సభ్య సమావేశంలో సభ్యుల వినతి

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు పూర్తి స్థాయిలో చేయాలని మండల సర్వ సభ్య సమావేశంలో సభ్యుల కోరారు. సోమవారం ఉదయం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అంబటి నిర్మలా శ్రీనివాస్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది. తొలుత వ్యవసాయ శాఖ సమీక్షలో సభ్యులందరూ పూర్తి స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. గ్రామాలలో ధాన్యం ఎక్కడికక్కడ ఉన్నాయని అన్నారు పూర్తి స్థాయిలో కొనుగోలు చేయకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. దానికి సమాధానంగా తాసిల్దార్ ఎన్. వెంకట్రావు మాట్లాడుతూ ఈ విషయంపై ఇప్పటికే రాష్ట్ర రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, అదేవిధంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నివేదించారని తెలిపారు. ప్రస్తుతం మిల్లర్లు కొనుగోలు చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. విద్యా శాఖ సమీక్షలో నాడు - నేడు ప్రోగ్రాంలో భాగంగా భారీగా నిధులను వినియోగించే పాఠశాలలో అభివృద్ధి చేస్తున్నప్పటికీ విద్యార్థులు పూర్తి స్థాయిలో ఉన్న ప్పటికీ సిబ్బంది కొరత కారణంగా విద్యా ర్థులు ఇబ్బందులకు గురవుతున్నారని రాఘవులు ఎంపీటీసీ సభ్యులు చెంగల్ రావు ఈజీపేట సర్పంచ్ తదితరులు ప్రశ్నించారు. విద్యుత్ శాఖ సమీక్షలో భాగంగా కనుగుల వానిపేట ఎంపీటీసీ సభ్యులు కొనుగుల అప్పలనాయుడు మాట్లాడుతూ తన ఇంటి పైనుంచి ఉన్న ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని పలుమార్లు ఫిర్యాదు చేసిన స్పంది ంచడం లేదని ఒక ప్రజా ప్రతినిధి మాటకే విలువ లేకపోతే సామాన్య ప్రజలు పరిస్థితి ఏమిటి అని నిలదీశారు. సానివాడ చెరువు గట్టుపై ఉన్న కరెంటు స్తంభాలు కోసం రానివాడ సర్పంచ్ ప్రశ్నించారు. పశుసంవర్ధక శాఖ సమీక్షలో పశువైద్యాధికారి మాట్లాడుతూ బస్సు పోషకలకు బస్సు వైద్య సేవలు మరింత చేరువ చేయాలనే తలంపుతో ప్రభుత్వం 1962 వాహనాలను వినియోగంలోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. అత్యవసర పశు వైద్య సేవల విషయంలో ఈ వాహనాలను వినియోగించు కోవాలని సూచించారు మండలానికి ఒక వాహనం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నేటి పొగరుదుల నీటి పారుదల శాఖ సమీక్షలో ఏ సమస్యను ప్రశ్నించిన నిధులు లేని మాత్రమే సమాధానంగా రావడం గమనార్హం. గ్రామీణ నీటి నీటి సరఫరా శాఖ సమీక్ష 36 కోట్లతో మండలంలో దాదాపు 75 బండి వరకు ప్రతిపాదనలో సిద్ధమయ్యగానే ఈ పనులు పూర్తయితే మండలంలో అన్ని సచివాలయాల పరిధిలో ఇంటింటా ఇంటింటికి తాగలేదు కార్యక్రమం పూర్తి అవుతుందనే జేఈఈ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు అంబటి శ్రీనివాసరావు, ఎఎంసీ చైర్మన్ మూకళ్ళ తాతబాబు, ఎంపీడీవో వి. రఘు, తహశీల్దార్ ఎన్. వెంకట్రావు వివధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సకాలంలో లక్ష్యాలు పూర్తి చేయాలి : ఎంఎంఎస్ ప్రెసిడెంట్ ధనలక్ష్మి

విశాలాంధ్ర - ఆమదాలవలస : గ్రామ సంఘం వివోఏ లంతా ప్రాజెక్టు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, క్లస్టర్ కోఆర్డినేటర్లు వాటిని మానిటరింగ్ చేయాలని మండల మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ తమ్మినేని ధనలక్ష్మి కోరారు. సోమవారం మండల సమాఖ్యలో జరిగిన వివోఏల సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొని సిబ్బందితో రివ్యూ చేశారు. వైయస్సార్ చేయూత లబ్ధిదారులందరితో వారికి ఆసక్తి ఉన్న జీవనోపాధి కార్యక్రమాలు చేయించి మీ అప్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లను గ్రామాలలో మహిళలకు ఆసక్తి వచ్చేటట్లు దానివల్ల గల ప్రయోజనాలు అర్థమయ్యేటట్లు శిక్షణ ఇవ్వాలన్నారు. వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు మాట్లాడుతూ మహిళా స్వయం శక్తి సంఘాలలో సభ్యుల ఐక్యత వల్లే, గ్రామాలలో సంఘాలు అభివృద్ధి చెంది, తద్వారా మహిళల అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. గ్రామా లలో ప్రస్తుతం నడుస్తున్న మహిళా స్వయం శక్తి సంఘాలలో ఆర్థిక పేదరికం ప్రభుత్వ పథకాల వినియోగం వల్ల కొంతమేరకు మెరుగుపడి నప్ప టికీ, సామాజిక పేదరికంలో వెనుక బడినట్లు పేర్కొన్నారు. నిరక్షరాస్యత, అనారోగ్యం, పౌష్టికాహార లోపం, మూఢ నమ్మకాలు, సామాజిక వివక్ష, తదితర కారణాల వల్ల కుటుంబాల అభివృద్ధి కుంటు పడుతున్నట్లు తెలిపారు. వీటన్నింటిని అధిగమించడానికి సామాజిక చైతన్యం, బాలికా విద్యను ప్రోత్స హించడం, పారి శుద్ధ్యన్ని మెరుగు పరచుకొని ఆరోగ్యాలను కాపాడుకోవడం జరగాలని వాటి కోసం మహిళలందరూ ఐక్యతగా ఉండడం వల్లే సాధ్య పడుతుందని వివరించారు. గ్రామాలలో మహిళా సంఘ సభ్యులు ఐక్యతగా ఉన్న నాడు మీ గ్రామాలలో వనరులను విని యోగించుకొని ప్రభుత్వ పథకాలు శ్రీనిధి, బ్యాంకు రుణాలను సక్రమముగా వినియోగించుకొని ఆదా యా భివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా కుటుంబాల అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. మీరంతా గ్రామాలలో చిన్న సంఘాలలో సమా వేశాలు జరుపి నప్పుడు ఆర్థిక అవసరాల తో పాటు సామాజిక అవసరాలపై చర్చించి మీ పంచాయితీ జి.పి.డి.పి. తయారీలో భాగ స్వాములు కావాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల సమైక్య ప్రతినిధులు కోశాధికారి రేణుక, అకౌంటెంట్ కళ్యాణి, క్లస్టర్ కోఆర్డి నేటర్లు చంద్రావు, రమణ, సుభద్ర. ఉమా, డేటాఎంట్రీ ఆపరేటర్ జగదీష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సీపీఐ రాష్ట్ర బృందం పర్యటన

విశాలాంధ్ర - పలాస : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ బృందం నేడు మంగళవారం సందర్శిస్తారని కాశీబుగ్గలో సీపీఐ జిల్లా నాయకులు చాపర సుందరలాల్ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా పలాస మండలంలో రేగులపాడు గ్రామం వద్ద నిర్మిస్తున్న ఆఫ్‌షోర్ రిజర్వాయరు, హిరమండలంలో వంశధార ప్రాజెక్టు పరిశీలన మరియు నిర్వాసితుల సమస్యలను అడిగి తెలుసుకుంటారని తెలిపారు. అనంతరం తోటపల్లి ప్రాజెక్టు పరిశీలిస్తారని తెలిపారు. ఈ బృందంలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు జెనివియస్ ఎన్.మూర్తి, ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈయనతో పాటు జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, చాపర వేణుగోపాల్, సొర్ర లక్ష్మణరావులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు న్యాయం చేయటమే ముఖ్యమంత్రి ధ్యేయం

ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర- కోటబొమ్మాళి : పార్టీ కోసం కష్టపడిన వారితోపాటు జిల్లాలో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం చేయటం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి తెలుసునని అందులో భాగంగా జిల్లాలో నాల్గోవ స్థానంలో ఉన్న యాదవ సామాజిక వర్గంకు చెందిన కవిటీ మండలం, కొత్తపుట్టుగ గ్రామానికి చెందిన నర్తు రామారావుకు శ్రీకాకుళం ఎమ్మెల్సీగా ఎంపిక చేయటం చాలా సంతోషంగా ఉందని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణింకి ఉమా మల్లేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం తన కార్యాలయంలో విలేకర్లుతో మాట్లాడుతూ నర్తు రామారావు పార్టీ కోసం చాలా ఏళ్ళుగా కష్టపడుతున్నారని ఇలాంటి వారిని గుర్తించి ఎమ్మెల్సీగా నియమించటంతో పాటు జిల్లాలో అన్ని వర్గాలకు న్యాయం చేసిన ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డి చరిత్రలో మిగిలిపోతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, వైఎస్సార్‌సీపీ నాయకుడు సింగుపురం వినోద్ తదితరులు ఉన్నారు.

కరాటే పోటీల్లో పలాస విద్యార్థినీ హర్షిత ప్రతిభ

విశాలాంధ్ర - పలాస : శ్రీకాకుళం సిల్వర్ జూబ్లీ ఆడిటోరియంలో తైక్వాండ్ అసోసియేషన్ ఆదివారం నిర్వహించిన కరాటే (తైక్వాండ్) జిల్లా స్థాయి పోటీల్లో పలాస రామ క్రిష్ణాపురం శ్రీసత్యసాయి విద్యావిహార్ విద్యార్థినీ హర్షిత (9వ తరగతి) ప్రతిభ కనబర్చి గోల్డ్‌మెడల్ గెలుపొందింది. హర్షిత గెలుపొందడం పట్ల శ్రీసత్యసాయి సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రఘు పాత్రుని లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు ఎన్ని లింగరాజు, జోనల్ కోఆర్డినేటర్ బైరాగి మాషర్, సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణాపురం చైర్మన్ మల్లా రామేశ్వరరావు, వైస్‌చైర్మన్ తాళాసు శ్రీను, ప్రిన్సిపాల్ ప్రీతిచౌదరి, కోచ్ లోకేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చంద్రశేకర్, లీలాకుమారి, జామి శ్రీను, డోకి జగదీష్, మల్లా శరత్‌బాబు హర్షం వ్యక్తం చేశారు.

అన్నసంతర్పణ నిర్వహణకు రూ.40 వేలు విరాళం

విశాలాంధ్ర - పాతపట్నం : నియోజకవర్గం ఎల్.ఎన్.పేట మండలంలో శ్రీముఖలింగేశ్వరుని చక్రతీర్థ స్నానాలకు విచ్చేస్తున్న భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాలు దబ్బాపాడు, మరియు పెద్దకోట గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమాల నిమిత్తం దబ్బ పాడు గ్రామానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు రూ.10వేలు ఆర్థిక విరాళం సర్పంచ్ ప్రతినిధి ముద్దాడ లక్ష్మణరావు ద్వారా అందించారు. అదేవిధంగా పెద్దకోట గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి రూ.30వేలు ఆర్థిక విరాళం గ్రామస్తులకు ఎంజీఆర్ శ్రేణులు ద్వారా అందించారు. కార్యక్రమంలో ఎల్.ఎన్.పేట మండల నాయకులు వెలమల గోవిందరావు, కాగాన మన్మధరావు, కొవిలాపు కృష్ణమాచార్యులు, అంపిలి పోలినాయుడు, ఎంపీటీసీ సిమ్మ మోహన్, ముగుడ భద్రయ్య, కుంచాల బాలకృష్ణ, మక్కా రమణ తదితరులు పాల్గొన్నారు.

24న పొందూరులో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - పొందూరు : మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24న పట్టుశాలి కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జెమ్స్ ఆసుపత్రి (రాగోలు) ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరుగుతుందని, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు అంకం ధర్మారావు, పాలిశెట్టి సూర్య ప్రకాశరావు తెలిపారు. ఆపరేషన్ చేయించుకోడానికి జెమ్స్ ఆస్పత్రికి వచ్చిన వారు తమతో ఆధార్, రేషన్ కార్డు, ఇ.సి.హెచ్.ఎస్,ఇ.హెచ్.ఎస్, ఆరోగ్యశ్రీ కార్డులు తెచ్చుకోవాలని, పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారని ధర్మారావు, సూర్యప్రకాశ రావు చెప్పారు. ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

ఉచిత కంటి వైద్య శిబిరాలను విద్యార్థులు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : విద్యార్థులు ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను వినియోగించు కోవాలని మండల విద్యాశాఖ అధికారి జలుమూరు చిన్నవాడు అన్నారు. సోమవారం సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బరాటం కామ రాజు ఆధ్వర్యంలో, ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంటి చూపు పై విద్యార్థులు శ్రద్ధ వహించాలని, కంటి సమస్యలు వచ్చినప్పుడు ఇటువంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఉచిత కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి : ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసరావు అన్నారు. ఏఐవైఎఫ్ నరసన్నపేట నియోజకవర్గ సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తానని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం గాలికి వదిలేసారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి వ్యవస్థలను నాశనం చేయడానికి బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కూడా పోస్కో కంపెనీ కు కారు చౌకగా అమ్మకానికి పెట్టిందని వీటిని వ్యతిరేకంగా అఖిల భారత యువజన సమాఖ్య పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల హామీగా డీఎస్సీ, ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి ఈనాటి వరకు కూడా ఆ మాటలు నీటి మూటలు అయ్యాయని ఆయన విమ ర్శించారు. రాష్ట్రంలో ఒక పరిశ్రమ కూడా నెలకొల్పు లేకపోవడం వలన నిరుద్యోగం విలయతాండవం చేస్తుందని, రాష్ట్రంలో చదువుకున్న యువతకు ఉద్యోగాల లేక కూలి పనులకు వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడిందని, వెంటనే రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని లేనియెడల నిరుద్యోగులను కలుపుకొని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం ఏఐవైఎఫ్ నరసన్నపేట నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎ. రాము, కార్యదర్శిగా ఎన్. సాంబశివరాజు, సహాయ కార్యదర్శులుగా బి. తులసి, ఎం. శ్యామ్, ఉపాధ్యక్షులుగా బి. విజయ్ కమిటీ సభ్యులుగా కె. ధనరాజ్, ఎ. ఎర్ర నాయుడు, ఎ. శ్రీను, ఎ. వీరేష్, టి. పాపారావు, సీహెచ్. శ్రీనులను ఎన్నుకోవడం జరిగింది.

ఘనంగా శ్రీముఖలింగేశ్వరుని చక్రతీర్థ స్నానం



విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగం భక్తులతో కిటకిటలాడిది. ఉత్తరాంధ్రతో పాటు ఒడిస్సా నుంచి సుమారు రెండు లక్షల మంది పైగా భక్తులతో వంశధార నదీతీరం, మిరియాపల్లి జన సముద్రంగా మారింది. మహాశివరాత్రి ముగింపు ఉత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం 1.50 ని॥లకు శ్రీముఖ లింగేశ్వరుడు పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను ఆలయ గర్భగుడి నుంచి మంగళ వాయిద్యాలతో ఉత్తర దిశగా తిరువీధి కార్యక్రమం చేస్తూ మిరియాపల్లి రేవు ఒడ్డున విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు చక్రతీర్థ స్నానమాచరించారు. చక్రతీర్థ స్నానాలకోసం హిరమండలం, గొట్టా బ్యారేజ్ నుంచి నీటి విడుదల చేయడం జరిగిందని వంశధార అధికారులు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. చక్రతీర్థ స్నానాలకు వచ్చే భక్తులకు దబ్బపాడు, వాడవలస గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ పాల్గొని అందరితో మమేకమై ప్రసాదాన్ని స్వీకరించారు. ఎల్ఎన్‌పేట, మిరియాపల్లి, పెద్దకోట, ధనుకువాడ,తదితర గ్రామాల వద్ద భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు అన్నదాన సంతర్పన కార్యక్రమాలు, సీతల పానీయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, డి.ఎస్‌పి.శివరామరెడ్డి, ఎం.మహేంద్ర, దేవదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ హరిసూర్యప్రకాష్, ఆలయ నిర్వాహణాధికారి పి.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి శస్త్ర చికిత్సకు 30 మంది ఎంపిక

విశాలాంధ్ర - ఎచ్చర్ల : ఉచిత కంటి శస్త్ర చికిత్సకు 30 మంది ఎంపికైనట్లు జై సంజీవిని ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ధనాలకోటి రమణ తెలిపారు. శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అరినాం అక్కి వలస పంచాయతీ ఆంజనేయ స్వామి గుడి వద్ద సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మందికి కంటి పరీక్షలు చేయగా 30 మంది శాస్త్ర చికిత్స చేయబడ్డారు ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ క్యాంప్ కోఆర్డినేటర్ సాయికుమార్ ఆప్తమాలజిస్ట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓటరు జాబితా పరిశీలన

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఓటింగ్ పై దృష్టి సారించాలని రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ కోరారు. సోమవారం తొగరాం తన స్వగృహంలో మండల కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. నాలుగు మండలాలు మున్సిపాలిటీకి సంబంధించి ఓటరు జాబితాపై కోఆర్డినేటర్లకు అవగాహన కల్పించారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయించిన ఉత్తరాంధ్ర పట్టబద్దుల శాసనమండలి ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీతం రాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేశాల చూడాలన్నారు. అందుకు కావలసిన ప్రణాళికలను కోఆర్డినేటర్లకు అవగాహన కల్పించారు.

నర్తు రామారావు ఎంపికపై యాదవ సామాజిక వర్గం హర్షం

విశాలాంధ్ర - నందిగాం : అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యాదవ కులానికి చెందిన నర్తు రామా రావుకి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయ దంపై నందిగాం మండల నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు చిన్ని జోగారావు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేక రులతో మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తొలిసారి యాదవ సామాజిక వర్గానికి చట్టసభలకు పంపిస్తూ అరుదైన గౌరవాన్ని సీఎం జగన్ ఇచ్చారని అన్నారు. గడిచిన నాలుగు దశాబ్దాలుగా తెలుగు దేశం పార్టీ, యాదవులతో ఓట్లు వేయించు కొని కనీస గౌరవం ఇవ్వలేదని విమ ర్శించారు. సీఎం జగన్ నిర్ణయం శ్రీకాకుళం జిల్లాలో యాదవు లందరి ఆత్మ గౌరవాన్ని పెంపొం దించేలా ఉందనడంలో ఎలాంటి సం దేహం లేదని అభిప్రాయ పడ్డారు. ఎమ్మెల్సీ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావుకి, మంత్రి అప్పలరాజుకి, స్పీకర్ తమ్మినేని సీతారాంకు, వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్‌కి, ఎంపీ విజయ సాయి రెడ్డికి టెక్కలి నియోజకవర్గం యాదవుల తరుపున ప్రత్యేక ధన్య వాదాలు తెలియ జేసుకుంటున్నామని అన్నారు. ఆనాడు జిల్లాను కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డి గుర్తించారని, ఈ రోజు అతని తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గుర్తించినందుకు అతని రుణము తీర్చుకోవడానికి టెక్కలి నియోజకవర్గంలో ప్రతి ఒక్క యాదవ గ్రామం తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి 2024లో ఓటు వేసి రెండవసారి ముఖ్యమంత్రి చేయడానికి కృషి చేస్తామని నియోజకవర్గంలో యాదవ సభ్యులు తరుపున తెలియజేస్తున్నామన్నారు.

సన్నిధానం కొరకు నూతన భవనం ప్రారంభం

విశాలాంధ్ర - బూర్జ : మండలం అల్లెన గ్రామంలో శివరాత్రి మహోత్సవం పురస్కరించుకొని శ్రీ ఉమా బాలంకేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం నందు శివ భక్తులకు నూతనంగా విశ్రాంతి భవనం సోమ వారం డాక్టర్ మజ్జి చంద్రశేఖర్ నాయుడు, డాక్టర్ మహంతి వెంకటరమణ మూర్తి తమరాపు వైకుంతరావు తదితరులు నూతన భవనం ప్రారంభించారు. సుమారు ఎనిమిది లక్షల 50 వేల రూపాయలతో ఈ నూతన భవనం కొరకు దాతలు డా. మజ్జి చంద్ర శేఖర్ నాయడు - 2 లక్షలు, డా.మహంతి వెంకట రమణ మూర్తి 1.5లక్షలు, టంకాల వారి కుటుంబం సభ్యులు, 2 లక్షల, పెంకి బాల, కుటుంబం సభ్యులు ఒక లక్ష 25 వేల రూపాయలు, దుప్పాడ గౌరీశ్వరమ్మ, ఒక లక్ష పదివేల రూపాయలు గేదెల బుల్లి బాబు, యాభై వేల అందజేశారు.

ఎమ్మెల్సీగా నర్తు రామారావు ఎంపిక

మండల వైసీపీ నాయకులు హర్షం

విశాలాంధ్ర - కవిటి : విధేయతకు, నమ్మకానికి పట్టం కట్టారని మండల అధ్యక్షురాలు కడియాల పద్మ ప్రకాష్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని వైయస్సార్సీపి కార్యాలయం వద్ద కవిటి వైయస్సార్సీపి మండల నాయకులతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైయస్సార్సీపి నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీకి విధేయతగా ఉంటూ పార్టీ ఆదేశాలను పాటిస్తూ కష్టపడి పార్టీని ముందుకు నడిపించిన నర్తు రామారావుకు శ్రీకాకుళం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం హర్షణీయమని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం యాదవులకు సముచిత స్థానం దక్కిందని, నమ్మకంతో ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్సీగా నర్తు రామారావుకు ఎంపిక చేయడం పై పార్టీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల కోటాలో నర్తు రామారావును ఎమ్మెల్సీగా ఎంపిక చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కవిటి మండలం వైయస్సార్సీపి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ కృష్ణారావు రౌల్లో, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పూడి లక్ష్మణరావు, ఆర్‌బికే చైర్మన్ దువ్వు కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎన్ బాబురావు, వైస్ ఎంపీపీ కర్రీ గోపయ్య, లీగల్ సెల్ అధ్యక్షులు పులకల శ్రీరాములు, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్, నర్తు శివాజీ, బద్రి ప్రకాష్, పిరియా కృష్ణారావు, సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్సీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విధేయతకు పట్టం కట్టిన వైఎస్ జగన్

- స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా నర్తు రామారావుకు అవకాశం
- యాదవ సామాజికవర్గంలో హర్షాతిరేకాలు

విశాలాంధ్ర - సోంపేట/కవిటి : కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్త నుంచి ప్రస్తుత వైఎస్ జగన్ ప్రభుత్వంలో వివిధ నామినేటెడ్ పదవులు అలంకరణ వరకు ఆయా పార్టీలకు విధేయుడుగా పని చేస్తూ పార్టీల్లో వివిధ కీలక పదవులు సమర్ధవంతంగా పోషించి ప్రస్తుతం స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా అధికార పార్టీ నుంచి ఎంపిక చేయబడిన నర్తు రామారావు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. సుమారు రెండు దశాబ్దాల తన రాజకీయ ప్రస్థానంలో ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ పార్టీలోను, ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోను పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తూ పార్టీ శ్రేణులను ఉత్తేజపరుస్తూ ముందుండి నడిపించడంలో తనకు తానే సాటిగా రామారావు శభాష్ అనిపించుకుంటున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాం నుంచి ప్రస్తుత వైఎస్ జగన్ వరకు రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేసుకుంటూ పార్టీ సిద్ధాంతాల పట్ల కంకణబద్ధుడిగా పని చేస్తున్న రామారావుకు గతంలో వైఎస్ జగన్ ఇచ్చిన హామీ ప్రస్తుత ఎంఎల్‌సి ఎంపిక ప్రక్రియతో నెరవేరిందని చెప్పవచ్చు. యాదవ సామాజికవర్గానికి చెందిన రామారావు తన చిరకాల కోరిక అయిన ఇచ్ఛాపురం ఎమ్మెల్యే కావాలన్నా లక్ష్యం నెరవేరనప్పటికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం దక్కించుకోవడం తన రాజకీయ విజయంగా చెప్పవచ్చు. గతంలో రెండుసార్లు ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా అవకాశం లభించినప్పటికి స్థానిక పరిస్థితుల రీత్యా స్వల్ప తేడాతో ఎమ్మెల్యేపదవికి దూరమైన విషయం తెల్సిందే. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్‌కు తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికి సామాజిక సమీకరణాలు, ఇతరత్రా అంశాల నేపథ్యంలో వైకాపా అధినేత వైఎస్ జగన్ ఎమ్మెల్సీగా భవిష్యత్‌లో అవకాశం కల్పిస్తానని మాటిచ్చిన విషయం విధితమే. ఇచ్చిన మాటకు కట్టుబడి తాజాగా శ్రీకాకుళం జిల్లా నుంచి పలువురు సీనియర్లు ఎమ్మెల్సీ పదవి కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసినప్పటికి ఇచ్చిన మాట ప్రకారం రామారావుకు పట్టం కట్టడం విశేషం. ప్రస్తుతం రామారావు రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా రెండేళ్ల క్రితం పగ్గాలు అప్పగించగా ఇటీవల ఆయా పదవులను కొనసాగిస్తున్న విషయం తెల్సిందే. అంతే గాకుండా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కూడా కొనసాగుతున్నారు. కవిటి మండలం కొత్తపుట్టుగ గ్రామానికి చెందిన ఆయన సర్పంచ్‌గా రెండుసార్లు, బెలగాం కోపరేటివ్ సొసైటీ చైర్మన్‌గాను, కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారిగా 8 సంవత్సరాలు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జాయింట్ సెక్రటరీగా 2008 నుంచి 2013 వరకు నిర్వహించిన విషయం తెల్సిందే. కాంగ్రెస్‌పార్టీలో వైఎస్సార్ హయాంలో 2009లోను, వైకాపా తరపున 2014లోను ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేశారు. 2001లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పటి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో మంచి పట్టు సాధించి కవిటి మండలంలో తన భార్య నర్తు చామంతిని ఎంపీపీగా గెలిపించుకోవడంలో రామారావు పాత్ర ఎనలేనిది. అంతే గాకుండా వైఎస్ జగన్ పార్టీ ఏర్పాటు అనంతరం చేపట్టిన పాదయాత్రలో ఇచ్ఛాపురం నియోజకవర్గంలో రామారావు పార్టీ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు వహించి ప్రతి గ్రామంలోను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేయించి వాటిని జగన్ చేతుల మీదుగా ప్రారంభింపజేసి వైఎస్ జగన్‌కు విధేయుడుగా నిలిచారని చెప్పడంలో సందేహం లేదు. అంతేగాక జిల్లాలోను పార్టీలో ప్రధాన పాత్ర పోషిస్తున్న రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు, వైకాపా జిల్లా ఇన్‌చార్జ్ ధర్మాన కృష్ణదాసుకు అతి సమీప అనుచరుడిగా ఎంతోకాలంగా ఉంటూ వారి ఆదరాభిమానాలు పొందుతున్నారు.

జిల్లా యాదవ సంఘం హర్షం

నర్తు రామారావుకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించడంతో తన సొంత సామాజికవర్గమైన జిల్లా యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎంతో కాలంగా జిల్లాలో యాదవులకు తగు ప్రాధాన్యం లేదంటూ చేసిన విజ్ఞప్తులకు స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తమ సామాజిక వర్గానికి చెందిన రామారావుకు సముచిత స్థానం కల్పించడం పట్ల వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సోమావతి అమావాస్య కోటి సూర్యగ్రహణములతో సమానమైనది

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : సోమవారంతో కలిసి వచ్చిన అమావాస్య బహుపుణ్యమ హెూదయకాలం అని ఇది కోటి సూర్యగ్రహణములతో సమానమైనదని వేద పండితులు సుసరాపు చంద్రశేఖర శర్మ అన్నారు. సోమవారం ఈశ్వరార్చన బహుపుణ్యప్రదం కనుక దీనిని సోమావతి అమావాస్యగా పరిగనిస్తారని, ఈ రోజు రావి చెట్టుకు 108 సార్లు ప్రదక్షిణలు చేస్తే జాతకంలో వుండే సకల దోషాలు తొలగి పోతాయని ఆయన తెలిపారు. ఈ రోజు ఈశ్వరుని దర్శనం కోసం శివరాత్రి రోజు కంటే భక్తులు శివాలయాలలో క్యూ కట్టారు. భక్తులు రావిచెట్టుకు ప్రదక్షిణలు చేసి సోమావతి కథను ఒకసారి గుర్తు చేసుకుని ఉపవాస దీక్షను చేశారు. దీనివలన జాతక దోషాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. అంతే కాకుండా వివాహితులకు ప్రదక్షిణల కోరుకున్న కోర్కెలు తీరుతాయని భావించి పూజలు చేశారు. ముఖ్యంగా ఈ దినం పితృదేవతలకు పిండప్రదానం చేస్తే సంతృప్తి చెందుతారని తద్వారా మనకు మంచి చేస్తారని విశ్వాసంతో గ్రామాలలో ఎక్కువమంది పురోహితులతో పింద ప్రధానం చేయించారు.

డ్రాయింగ్ పోటీల్లో విజేతలు సెయింట్ ఆన్స్ విద్యార్థులు

విశాలాంధ్ర - పాతపట్నం : ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా పర్లాకిమిడి స్మార్ట్ స్కూల్ వారు నిర్వహించిన డ్రాయింగ్ మరియు వ్యాసరచన పోటీలలో సెయింట్ ఆన్స్ కాన్వెంట్ స్కూల్ నుండి పాల్గొన్న 12 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరిని స్కూల్ ఉపాధ్యాయులు అభినందించారు.

ఎమ్మెల్సీగా నర్తు నియామకం పట్ల హర్షం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : రాష్ట్ర ప్రభుత్వం నర్తు రామారావును ఎమ్మెల్సీగా నియమించడం పట్ల సంతబొమ్మాళి మండలం వైకాపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వైకాపా పార్టీలో సేవలు చేసినందుకు, పార్టీని నమ్ముకుని ఉన్నందుకు సీనియర్ వైకాపా నాయకుడు నత్తు రామారావు సేవలను గుర్తించి, జిల్లాలో ఉన్న యాదవులు కులానికి గుర్తింపు ఇచ్చి, ఎమ్మెల్సీగా నియమించినందుకు మండల మాజీ వైకాపా పార్టీ అధ్యక్షుడు సుగ్గు రామిరెడ్డి, నరసాపురం సర్పంచ్ దుక్క భూషణ్ రెడ్డి, మేఘవరం ఎంపీటీసీ సూరాడ రాజారావు, వడ్డీ తండ్ర మాజీ సర్పంచి ప్రతినిధి అనంతహన్నోరావు, సంతబొమ్మాళి ఎంపీటీసీ ప్రతినిధి శిమ్మ సోమేశ్వరరావు, తోటాడ సర్పంచ్ ప్రతినిది రామరాజు, సంతబొమ్మాళి పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ ప్రతినిధి రమణ, మాజీ సైనికుడు పల్లె లక్ష్మణరావు తో పాటు పలువురు వైకాపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నర్తు రామారావుకు ఎమ్మెల్సీ నియామకానికి సహకరించి ముఖ్యమంత్రి, సభాపతి తమ్మినేని సీతారాం, జిల్లా ఇంచార్జి మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు, టెక్కలి వైకాపా ముఖ్య నాయకులు కు అభినందనలు తెలిపారు.

భక్తులకు శీతలపానీయాలు పంపిణీ

విశాలాంధ్ర - పాతపట్నం : ఎల్.ఎన్.పేట మండలంలో శ్రీముఖలింగేశ్వరుని చక్రతీర్ధ స్నానాలకు విచ్చేసిన భక్తుల దాహం తీర్చదానికి విద్యావేత్త పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు శీతల పానీయాలను వారికి అందజేశారు. అనంతరం శ్రీముఖలింగేశ్వర చక్రతీర్ధ స్నానాల సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని నదిలో స్నానాలు చేశారు. ఈ సంధృంగా ఆయన మాట్లాడుతూ లక్షల మంది శివ భక్తులను చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని అన్నారు. శివుని కృప పాతపట్నం నియోజకవర్గ ప్రజల పైన వుండాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు. కార్యక్రమంలో సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, దారపు గోవింద రావు, పడాల రాజారావు పైల భాస్కరరావు, నాగలపెల్లి నాగేశ్వరరావు, పడాల ధర్మారావు తదితర సిరిపురం మిత్ర బృంద సభ్యులు పాల్గొన్నారు.

నేడు సచివాలయంలో గృహ సారధులు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలోని కొత్తకోట సచివాలయం పరిధిలో గల గృహ సారధులుకు మంగళవారం శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రంలో స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొంటారని, సర్పంచులు, ఎంపీటీసీలు మరియు జడ్పీటీసీ సభ్యులు పాల్గొవాలని తెలిపారు

ఎస్ఆర్‌సి పేటలో మహా అన్నదానం

విశాలాంధ్ర - ఆమదాలవలస : మండలంలోని శ్రీనివాసచార్యులపేట పంచాయతీ పరిధి మహా నధాని కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ అన్న దాన కార్యక్రమంలో భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. మహాశివరాత్రి మహెూత్సవాల సందర్భంగా శివాలయంలో పూజలు నిర్వహించి మూడు రోజులుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే మహా అన్నదాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. మహాశివరాత్రి మొదలుకొని శివాలయంలో పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలు, మహా రుద్రాభిషేకాలు భక్తులు ఇష్ట పూర్వకంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి, మాజీ జెడ్పిటిసి, ఎంపీపీ, సర్పంచులు ఎంపీటీసీలు పరిసర గ్రామస్తులు, స్థానికులు శివాలయంలో ముక్కులు తీర్చుకు న్నారు. నిర్వాహకులు మాజీ ఎంపిటిసి గురుగుబెల్లి ప్రభాకర్ రావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర - కవిటి : ఇచ్ఛాపురం నియోజకవర్గం కవిటి మండలం కొత్తపుట్టుగ గ్రామానికి చెందిన రాష్ట్ర బ్యూటిఫికేషన్ చైర్మన్ నర్తు రామారావుని శ్రీకాకుళం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయం తాడేపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసన సభ్యులు పిరియా సాయిరాజ్, రాష్ట్ర బ్యూటిఫికేషన్ చైర్మన్ నర్తు రామారావు మర్యాదపూర్వకంగా కలసి దుస్సాలువతో సన్మానించారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా రామారావుని ఎంపిక చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

వైకాపాను వీడి తెదేపాలో చేరిన 20 గిరిజన కుటుంబాలు

విశాలాంధ్ర - పాతపట్నం : నియోజకవర్గం పాతపట్నం మండలం చాకిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల చాకిపల్లి, జాంతిగూడ గ్రామం నుంచి సుమారు 20 గిరిజన కుటు oబాలు మాతలలో గల కలమట క్యాంపు కార్యాలయానికి స్వచ్ఛందంగా విచ్చేసి పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ఆధ్వర్యంలో వైకాపాని వీడి తెదేపాలో చేరారు. చేరిన వారిలో అజారి కరువులు, వార్డు మెంబర్ మామిడి లక్ష్మినారాయణ, మారడ్ల క్రిష్ణ, రాజన బుయ్య, రాయల జోగన్న, రోసోనో బూర్య, పాత్రకొండ సాయిలతో పాటు పలువురు గిరిజన సభ్యులు చేరారు.

గృహ నిర్మాణాల నాణ్యతలో రాజీ వద్దు : కలెక్టర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో చేపడుతున్న గృహ నిర్మాణాల నాణ్యతలో రాజీవద్దని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ ఇంజినీరింగ్ అధికారులను కోరారు. నిజాయితీగా పనిలో జాప్యం జరిగితే అటువంటి వాటిని పరిశీలిస్తామని, కాని ప్రగతిలో నిర్లిప్తత, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చూస్తూ ఉండబోమని అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ నెల 3న స్పెషల్ డ్రైవ్ క్రింద నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. అయినప్పటికీ కొన్ని మండలాల్లో నిర్మాణాల్లో ప్రగతిని కనబరచలేదన్నారు. ఇందుకు గల కారణాలపై ఆరా తీసిన కలెక్టర్ ఇప్పటికే ఆర్.సి, ఆర్.ఎల్.సి స్థాయిలో ఉన్న గృహాలపై దృష్టి సారించాలన్నారు. అటువంటివి జిల్లాలో 10వేలకు పైగా ఉన్నాయని, వాటిని పూర్తిచేస్తే జిల్లా ప్రగతిలో ముందుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రగతిని కనబరచని మండలాలకు చెందిన ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత సిబ్బందితో ఎప్పటికపుడు సమీక్షిస్తూ ఉంటామన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు ఎన్. గణపతిరావు, సహాయ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను అభినందించిన కార్పొరేషన్ డైరెక్టర్

విశాలాంధ్ర - నరసన్నపేట : మేజర్ పంచాయతీ సర్పంచ్, బురల్లి: శంకర్రావును, వైస్ సర్పంచ్, సాసు పల్లి కృష్ణ బాబును సోమ వారం శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్, సదాశివుని కృష్ణ ఘనంగా సన్మానం చేశారు. పంచాయతీ ఎన్నికలు జరిగి నేటికీ రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అభినందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిష్ట కర్ణ సంఘం సభ్యులు, సదాశివుని ప్రభాకర్ రావు, డివి రఘ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అధికారులు అంతర్గత సమావేశం ఏర్పాటు చేసుకొని అర్జీలు పరిష్కా రానికి చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదే శించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఆయన తో పాటు ఐటిడిఎ పిఒ, ఇన్ చార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర సరఫరాల శాఖ పెండింగ్ లో ఉన్న అర్జీలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రీ ఓపెనింగ్ పై దృష్టి సారించాలని ఆడిట్ టీంను ఆదేశించారు. విభిన్న ప్రతిభా వంతులు, వ్యవసాయ శాఖ, మున్సిపాలిటీ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, సమగ్ర శిక్ష, పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ శాఖ, ఇరిగేషన్, తదితర శాఖల సమస్యలు పై 135 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, ఉప కలెక్టర్ జి. జయదేవి, డిఆర్డిఎ పిడి విద్యాసాగర్ పాల్గొ న్నారు. స్పందన కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవనంలో ప్రభుత్వ పాఠశాల?

వర్తించని 'నాడు-నేడు' నిధులు

గత ఏడేళ్ళుగా నిర్వహణ

విశాలాంధ్ర-మెళియాపుట్టి : మండలంలోని ఓ మారుమూల గ్రామంలో పాత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో గత కొంతకాలంగా గ్రామస్తుల సహకారంతో ఉపాధ్యాయులు సామాజిక భవనంలో పాఠశాలను నిర్వహిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. ఐటిడిఎ పరిధిలోగల పాఠశాల కావడంతో కనీసం నాడు-నేడుకు సైతం వర్తించక పోవడంతో ఇబ్బంది పడవల్సిన పరిస్థితి. వివరాల్లోకెళితే మండలంలోని భరణికోట పంచాయితీ పరిధిలో గల సవర కొలిగాం మారుమూల గ్రామం. ఆ గ్రామంలో గిరిజన విద్యార్థుల కొరకు గిరిజన ప్రాథమిక పాఠశాల ఉన్నప్పటికీ అది సుమారు ఏడేళ్ల క్రిందట శిథిలావస్థకు చేరింది. దీంతో అప్పటి నుంచి వేరే దారిలేక గ్రామస్తులంతా కలిపి తమ పిల్లల చదువుకు ఆటంకం కలగకూడదన్న ఉద్దేశంతో సామాజిక భవనంను పాఠశాలగా కేటాయించారు. అప్పటి నుండి ప్రాథమిక పాఠశాల నిర్వహణ ఆ సామాజిక భవనంలో నడుస్తోంది. ప్రస్తుతం ఆ పాఠశాలలో సుమారు 20 మంది వరకు విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారని తెలుస్తుంది. అయితే సరిగ్గా వెలుతురు, గాలి రాకపోవడంతో అటు విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడాల్సిన దుస్థితి. అయితే నాడు-నేడు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల రూపురేఖలు మార్చాలన్న ఉద్దేశంతో ప్రవేశపెట్టినప్పటికీ ఐటిడిఏ పరిధిలో గల జిపిఎస్ పాఠశాలలకు ఉద్వాసన పలకడంతో గిరిజన పాఠశాలల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. అయితే నాడు-నేడులో జిపిఎస్ పాఠశాలలకు మూడో విడతలో వచ్చే అవకాశం ఉన్నట్టు అధికారిక సమాచారం. అయితే ఇది కేవలం సవర కొలిగాంలో గల ప్రాథమిక పాఠశాల పరిస్థితే అనుకుంటే పొరపాటే మెళియాపుట్టి మండలంలో గల మారుమూల గ్రామాల్లో నున్న మిగిలిన చాలా జిపిఎస్ పాఠశాల లలో దుస్థితి ఇంతేనని గిరిజన ప్రజలు వాపోతున్నారు. అందులో భాగంగానే గొట్టిపల్లి పంచాయతీ పరిధిలోగల చందనగిరిలో కనీసం నేటికి ఓ పాఠశాల భవనం లేక ఒక ఇంటిలో నిర్వహిస్తున్నట్టు వినికిడి. అయితే గత కొన్ని నెలల క్రిందట ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టిలో పెట్టినప్పటికీ ఫలితం శూన్యమని విమర్శలు వినిపిస్తున్నాయి. మారుమూల గ్రామాలలో ఉన్న వారి కష్టాలను చూసి ఇటీవల ఒక ఎన్జిఓ సంస్థ సుమారు లక్ష రుపాయిల నిధులను వెచ్చించి నూతన భవనం ను నిర్మించినట్టు విశ్వాసనీయ సమాచారం. అదేవిధంగా భరణికోట పంచాయితీ పరిధిలో గల మర, పరుసరాంపురం, దాసుపురంలో ప్రాథమిక పాఠశాలున్నప్పటికీ మరమ్మతులు లేక విద్యార్థులు పలు రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. జిపిఎస్ పాఠశాలలకు ప్రభుత్వం నుంచి నిధులు కేవలం 20 శాతం మాత్రమే సుమారు రూ.2 వేలు నుండి రూ.3 వేలు రావడంతో మెయింటెనెన్స్‌కు మాత్రమే సరిపోతున్నాయి. మినహా మరమ్మతులకు సరిపోకపోవడంతో అటు ఐటిడిఎ నుంచి వచ్చే నిధులు సైతం సరిపోకపోవడంతో మరింత మరుగున పడుతున్న పరిస్థితి కనిపిస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికీ మండలంలోని జిపిఎస్ పాఠశాలల పై అటు ఐటిడిఎ, ఇటు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రజానీకం కోరుతున్నారు.

పడకేసిన రోడ్డు పనులు

- పట్టించుకోని అధికారులు
- చోద్యం చూస్తున్న నాయకులు
- ప్రమాదాల్లో ప్రయాణికులు

విశాలాంధ్ర - ఆమదాలవలస : రోజు రోజుకీ సాంకేతికత పెరుగుతున్న తరుణంలో అభివృద్ధి పనులు మెరుగుపడవలసింది పోయి రోజు రోజుకి కృంగి కూషించిపోతున్నాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులకు సాంకేతిక లోపాలను కారణంగా చూపి పనులలో జాప్యంత ను పెంచేందుకు కొందరు ఎత్తిరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం పాలకుల నిరంకుశ ధోరణి వెరసి ప్రయాణికులకు ప్రయాణికులకు శాపంగా మారాయి. అధికారులు గుత్తేదారులు మధ్య సమన్వయ లోపంతో ప్రయాణికులకు ప్రమా దాలు ఎదురవుతు న్నాయి. ఆముదాలవలస శ్రీకాకుళం రోడ్డు లో నిత్యం ప్రయాణించే వాహన చోదకులు అటు పాలకులు ఇటు అధికారులపై దుమ్మెత్తి పోస్తున్నారు. పూటకో ప్రమాదం సంభవి స్తున్న ప్పటికీ అధికారులు పట్టించుకోవటం లేదని విసుగు చెందుతున్నారు. 2019 ఎన్నికల ముందు అప్పటి ప్రభుత్వం రోడ్డు పనులకు శంకుస్థాపన చేసింది. ఎన్నికల నియమావళి అడ్డంకి రావ డంతో ఎక్కడ పనులు అక్కడ నిలిచిపోయాయి. తరువాత మళ్లీ కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం శంకుస్థాపనలు చేశారు. ఆ మొత్తాలతో పనులు జరగవని అధికారులు మొరపెట్టుకోవడంతో శ్రీకాకుళం జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అదనంగా మరో 18 కోట్లు తక్షణమే మంజూరు చేశారు. వెరసి 58 కోట్లతో నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి వడివడిగా అడుగులు వేశారు. ముఖ్యమంత్రి జిల్లా ప్రజలపై చూపించిన ప్రేమాభిమానాలను ప్రజలు అభి నందనలతో ముంచెత్తారు. ఈ తరుణంలో ఇది మింగుడు పడని కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు పనుల నిర్మాణంలో జాప్యాన్ని చోటు చేసుకునే విధంగా పావులు కలిపినట్లు తెలిసింది. దీంతో పనులు నత్తె నయమం అన్నట్టు సాగు తున్నాయి. జిల్లా కలెక్టర్ సమీక్షలు నిర్వహించి త్వరితగతిన పనులు చేయాలని ఆదేశాలు అందించినప్పటికీ అవేమీ పట్టనట్టు అధికారులు వ్యవహరిస్తున్న తీరు పలువురికి ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. సుమారు 5 కోట్ల రూపాయలు మొబలైజేషన్ నిధులు మంజూరైనప్పటికీ విద్యుత్ స్తంభాల తొలగింపునకు పూర్తిస్థాయి మొత్తాలను కట్టకపోవడంలో అధికారుల అయిష్టత కనిపిస్తుంది. ప్రభుత్వ ఆలోచనలకు విరుద్ధంగా కొంతమంది వ్యవహరిస్తున్న తీరు కారణంగానే పనుల లో జాప్యం పెరుగుతోందని తెలుస్తుంది.

- **నిలిచిన రోడ్డు పనులు...** మొబలైజేషన్ నిధులతో పాటు మరి కొంత మొత్తాన్ని వెచ్చించి గుత్తేదారు సుమారు 11 కోట్ల వరకు ఈ రోడ్లపై పెట్టుబడి పెట్టారు. కల్వర్టులు, డివియేషన్లు, వద్ద రేడియం స్టిక్కర్లు ప్రమాద సూచికలను తెలియజేసే బోర్డులను పెట్టాల్సి ఉన్నప్పటికీ అధికారుల ఆ దిశగా అడుగులు వేయటం లేదు. ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే రహదారిపై ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. రోడ్డుకు ఇరువైపులా బెర్మ లను తవడంతో వాహనాలు వెళ్లేటప్పుడు అక్కడ చెలరేగే దుమ్ము ధూళి ప్రయాణికుల కళ్ళలో పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిధులు లేని కారణంగా ఒక్కసారిగా రోడ్డు పనులు నిలిపివేశారు. దీంతో ఎక్కడి గోతులు అక్కడే ఉండిపోయాయి. ఈ పరిస్థితి ప్రయాణికులకు మరింత ఇబ్బందిని కల్పిస్తుంది. ఇటీవల పాలకులు గుత్తేదారులు ఇంజనీరింగ్ అధికారులతో జరిపిన సమీక్ష సమావేశాలకు సీఎస్పీ రోడ్డు కాంట్రాక్టర్ దుమ్మ కొట్టడం పలు విమర్శలకు దారిస్తుంది. నిధులు మంజూరు కాకపోతే పనులు జరిపించలేమని గుత్తేదారు చేతులెత్తేశారు. పరిస్థితులు తెలుసుకున్న కాంట్రాక్టర్ ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న పనులు పరిశీలనకు వెళ్లిపోయినట్లు తెలిసింది. దీంతో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి.

- **సమన్వయ లోపమే...** ఆది నుండి పనులు జరిపించడంలో అధికారులు మధ్య సమన్వయ లోపం కారణంగా పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శలు ఉన్నాయి. పర్యవేక్షక ఇంజనీర్లలో ఏర్పాట స్పర్ధలు పనులకు ఆటం కలిగిస్తున్న నేపథ్యంలో కొంత మందిని డిప్యూటేషన్ పద్ధతిలో ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. తనకున్న వ్యక్తిగత ప్రాబల్యంతో డివిజన్ మొత్తానికి ఒకే ఒక్క ఏఈ గెలిచారు. దీంతో పర్యవేక్షణ కరువైంది. పనులలో జాప్యంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అధికారులు పాలకులు వ్యవహరిస్తున్న తీరుపై సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నప్పటికీ నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అధికారుల్లో వ్యక్తి ప్రబల్యం పెరిగిపోవడంతో దిగువ స్థాయి సిబ్బంది పనులలో నాణ్యతలను పట్టించుకోవడంలేదని తెలుస్తుంది. అధికారుల మధ్య సమన్వయ లోపమే పనులు నీచిపోయి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉన్నాయని తెలియ వచ్చింది.

- **చోద్యం చూస్తున్న నాయకులు...** పూటకో ప్రమాదం సంభవిస్తున్న సీఎస్పీ రహదారిపై పూర్తిస్థాయి నిర్మాణం చేపట్టేందుకు పాలకులు చొరవ చూపించాల్సి ఉంది. ఇదే రోడ్డుపై సాక్షాత్తు శాసనసభాపతి తమ్మినేని సీతారాం కాన్వాయిడ్ జరిగిన ప్రమాదం ఇప్పటికే జిల్లా ప్రజలు మర్చిపోలేదు. అలాగే ఆముదాలవలసకు చెందిన ఒక హెూంగార్డు మృతి, ఇటీవల వందేమాత జరిగిన మరో ప్రమాదం, పరీక్షలకు వెళుతున్న విద్యార్థులు నందగిరిపేట వద్ద జరిగిన ప్రమాదం కారణంగా వార పరీక్షల్లో హాజరు కాలేకపోయారు. ఎంత జరుగుతున్నప్పటికీ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రోడ్ల నిర్మించాల్సిన అవసరం పాలకులపై ఉంది. రోడ్డుపై జరుగుతున్న ప్రమాదాల పరిస్థితులను గమనించి త్వరితగతిన రోడ్లు పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.